# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం01 ఆగస్టు2024 పేజీలు : 12

Digital Edition


## అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి తెలుసుకున్నారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడొద్దని.. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు.

## రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడు

**ప్రజా గొంతుక డెస్క్:**

తెలంగాణ అసెంబ్లీ సమవేశాలు కొనసాగుతున్నాయి.అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఏకవచనంతో సంబోధించడంపై అధికార పక్ష ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. కేటీఆర్ తన మాటలను వెనక్కి తీసుకున్నారు. రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, 18 ఏళ్ల నుంచి తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కానీ.. గత పదేళ్లుగా మా మధ్య సత్సంబంధాలు దెబ్బతిన్నాయని, చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన అదృష్టవంతుడు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయితే.. ఇదిలా ఉంటే.. గత పది సంవత్సరాల్లో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఆయన సెటైర్ వేశారు.



## చంద్ర బాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

**ప్రజా గొంతుక డెస్క్**

సెక్రటేరియట్ కు డిప్యూటీ సీఎం పవన్..

తన ఛాంబర్ లో రెన్నోవేషన్ పనులను పరిశీలించిన పవన్ కళ్యాణ్.. అటవీశాఖ అధికారులతో పవన్ సమీక్ష.. అనంతరం పంచాయతీరాజ్ శాఖ అధికారులతో భేటీ అయిన పవన్.. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత సీఎం చంద్రబాబుతో భేటీ ఐన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ సమావేశంలో నామినేటెడ్ పదవులుతో పాటు కీలక అంశాల పై ఇద్దరూ చర్చించారు. ఈ భేటీ తర్వాత నామినేటెడ్ పదవులు పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# కేజ్రీవాల్‌కు సంఘీభావంగా

# ఒకే వేదికపై ఇండియా కూటమి

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**





కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ఒకే వేదికపై ఇండియా కూటమి

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యులు బుధవారం ఒకే వేదికపైకి వచ్చారు. కేజ్రీవాల్‌ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో ఒక సభ నిర్వహించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సంఘీభావంగా ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యులు బుధవారం ఒకే వేదికపైకి వచ్చారు. కేజ్రీవాల్‌ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో ఒక సభ నిర్వహించారు. ఇందులో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలందరూ పాల్గొన్నారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఆరోగ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రమాదంలోకి నెడుతున్నదని మండిపడ్డారు. ఢిల్లీలో నిరసనలకు కేంద్ర స్థానమైన జంతర్‌మంతర్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సభను ఏర్పాటు చేసింది. కేజ్రీవాల్‌కు సంఘీభావం తెలిపిన ఇండియా కూటమి నేతలు.. కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో ఐక్యంగా ఉంటామని ప్రకటించాయి.

# ఉదయం 6 గంటలకే పెన్షన్లు పంపిణీ

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**



ఆగస్టు 1వ తేదీ ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు నెలకు 64.82 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కోసం రూ. 2,737 కోట్లు విడుదల చేశామని చెప్పారు. ఆగస్టు 1వ తేదీనే 96 శాతం, 2వ తేదీతో 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సారి పెన్షన్లు పంపిణీలో జిల్లా కలెక్టర్లు పాల్గొనాలని నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ ఆదేశాలు అనుగుణంగా పెన్షన్లు పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. పెన్షన్లు పంపిణీ ఎవరైనా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎస్ స్పష్టం చేశారు. గత నెలలో పెన్షన్లు పంపిణీ ఏర్పడిన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా, సిఎం చంద్రబాబు ఈ నెల కూడా స్వయంగా పెన్షన్ లు పంపిణీ చేయనున్నారు. మడకశిరలోని లబ్దిదారులకు స్వయంగా పించన్ లు అందజేసి, వారిని ముచ్చటించనున్నారు..

# ప్రజలను తప్పు దోవపట్టించేందుకు...



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**

:శాసన సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆరెస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన విమర్శలపై బీఆరెస్ పార్టీ రాజకీయ రాద్ధాంతం చేసి లబ్ధి పొందాలని చూస్తుందని కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు మామిడాల యశస్వినిరెడ్డి, పర్ణిక, రాగమయిలు విమర్శించారు. సభా వాయిదా అనంతరం వారు మాట్లాడుతూ సభలో మా పార్టీ నుంచి కూడా ఇద్దరు మహిళా మంత్రులు..మేం ఎమ్మెల్యేలుగా ఉన్నామని, సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసి బీఆరెస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డిని, సునితా లక్ష్మారెడ్డిని అవమానిస్తు ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాని సభను ప్రజలను తప్పుదోవపట్టించేందుకు, రాజకీయ రాద్ధంతం చేసేందుకే సబితా, సునీతలు, బీఆరెస్ ఎమ్మెల్యేలు సీఎంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆరెస్ మహిళా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మా వంటి కొత్త మహిళా ఎమ్మెల్యేలకు ఆదర్శంగా ఉండాలన్నారు. నిజానికి సబిత, సునితలను కాంగ్రెస్ పార్టీనే, మంత్రులుగా చేసిందని, చేవెళ్ల చెల్లెమ్మ అంటూ వైఎస్ ఎంతో గౌరవించారన్నారు. మొన్న మా మహిళా మంత్రి సీతక్కను బీఆరెస్ ఎమ్మెల్యేలు అవమానించేలా మాట్లాడితే మేం దాన్ని సభా వాగ్వివాదంలో భాగంగానే చూశామే తప్పా రాజకీయం చేయలేదన్నారు. గత పది సంవత్సరాలు అధికారం సాగించిన కాలంలో బీఆరెస్ నేతలు మహిళల పట్ల అనుసరించిన వైఖరి అందరికి తెలిసిందేనన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి



ప్రజా గొంతుక న్యూస్ జులై 31

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శివాజీ పాటిల్ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఓబిసి మోచ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శి జై శ్రీ మరియు జిల్లా రాష్ట్ర పదాధికారులు జిల్లా ప్రధాన కార్యదర్శులు వివిధ ముత్యాల జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## సోనుసూద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ జులై 31



బాలీవుడ్ నటుడు, సంఘ సేవకులు సోను సూద్ వేడుకల్లో బొల్లారం మున్సిపల్ యువత నాయకులు, సోనూసూద్ చారిటీ సభ్యుడు వి.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం ముంబై నగరానికి వెళ్లి సోను సూద్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న రియల్ హీరో సోను సూద్ అని, ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోను సూద్ చారిటీ ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పెట్:- మండలంలోని పోలికపాడ్ గ్రామానికి చెందిన దాసరి సాయిలు మంగళవారం సాయంత్రం మరణించాడు ఈ విషయాన్ని గ్రామస్తులు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలా రెడ్డి కి తెలుపగా ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేత అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, ఉపాధ్యక్షుడు సింగారపు చరణ్ కుమార్, నక్క బాలయ్య, నల్లవెల్లి తిరుపతయ్య, మహేష్, గువ్వల చెన్నయ్య, రామచంద్రయ్య, లాలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యం బాధపడుతున్న సాయిలును మేడ్చల్ హాస్పిటల్ వెళ్లి పరామర్శించిన కాటా శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ జులై 31



కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలబడిన పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సాయిలు అనారోగ్యం బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాటా శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ హాస్పటల్ కి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అన్నారం సాయిలు కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి తనకు అండగా నిలబడతామని భరోసా ఇవ్వడం జరిగింది. కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలబడతానని భరోసా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో జిన్నారం తాజా మాజా ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిన్నారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ ఉట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అమీన్పూర్ కిట్టు పలారం బండి కార్యక్రమం ముఖ్య అతిథి ఎడ్ల రమేష్



ప్రజా గొంతుక న్యూస్ జులై 31

పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ గ్రామంలో దశరథ్ ముదిరాజ్ పవన్ కిట్టు ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు కార్యక్రమం పాల్గొన్న మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎడ్ల రమేష్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపి పద్మావతి లక్ష్మయ్య ఎడ్ల జనార్ధన్ ఆకుల సాయి శ్రవణ్ అంకుశం దుర్గాప్రసాద్ గిరి ముదిరాజ్ సాంబశివరావు తదితరులు పాల్గొనడం జరిగింది

# గత ప్రభుత్వాల



అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయాణం.కడారి సునీల్.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

అరెస్ట్ అయిన నాయకులను పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు వినిపించడాకీ హైదరాబాద్ వెళ్తున్న ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికడారి సునీల్ మండల అధ్యక్షురాలు లావణ్య, సివిల్ సప్లైహమాలీ సుంకే శ్రీకాంత్, మధ్యాహ్నం భోజనం నాయకులను పోలీస్ లు అరెస్టు ముందస్తు అరెస్టు చేయడం ఖండించారు.ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ ,గత ప్రభుత్వాలు నిజం నవాబుల్లగా నైజం పరిపాలన కొనసాగిస్తే వారి అడుగు జడల్లో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగడం మార్పుకు నాంది ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు? ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకురావడం నేరమా.అధికారం లేనప్పుడు అరెస్టులపై నిర్బంధాలపై గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ అధికారం రాగానే ఏడు నెలల్లోనే అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు నిర్వచనం గా మారడం కాంగ్రెస్ అంటేనే నైజాం అని,నిరూపించుకోవడం నిజమైందన్నారు అక్రమ అరెస్టులు నిర్బంధాలు ఉద్యమకారులకు కొత్త కాదని. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో జిల్లా సెక్రెటరీ కడారి సునీల్ మధ్యాహ్న భోజనం నాయకులు ఎస్ శ్రీకాంత్ జి లీలావతి టి లావణ్య గౌరమ్మ ఎస్ రజిత తదితరులు.

## చిట్కుల్ లో మొదటిరోజు కట్ట మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న నీలం మధు

ప్రజా గొంతుక న్యూస్ జూలై 31





ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆషాడ మాసంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న దుర్గమ్మ ఉత్సవాలు చిట్కుల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి మూడు రోజులపాటు జరగనున్నఉత్సవాల్లో మొదటిరోజు కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.మొదటి రోజైన మంగళవారం కట్ట మైసమ్మ దేవాలయంలోఅమ్మవారిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం దుర్గమ్మ దేవాలయానికి చివరి రోజు గురువారం పోచమ్మ దేవాలయంలో భక్తులు బోనాలు సమర్పించనున్నారు.బుధవారం సాయంత్రం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో పలహారం బండి వేడుకలను నిర్వహించేందుకు నీలం మధు అభిమానులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## పది సంవత్సరాల సమస్యను పరిష్కరించిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్





ప్రజా గొంతుక న్యూస్ జూలై 31

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీ దాది గూడెం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా అనేక సంవత్సరాల నుంచి వర్షం పడితే అమ్మవారి గుడి మొత్తం జల మాయమై బోనాలకు ఆటంకాలు ఏర్పడుతుందని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ దృష్టికి దాది గూడెం గ్రామ ప్రజలు తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన రవీందర్ గౌడ్ పైపుల మరమ్మత్తుతో వీళ్ళ తరబడి సమస్యకు దారి చూపించడంతో దాది గూడెం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు అనేక సంవత్సరాల నుండి బోనాల పండుగ సందర్భంలో చినుకు బడితే చిత్తడిగా మారి బురదగా గుడి ప్రాంగణం మొత్తం బురదమయంగా మారుతుండే అలాంటి సమస్యకు పరిష్కారం చూపించిన మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు పాల్గొన్నారు

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కట్టపైకి వచ్చే వాకర్స్ పట్టణ ప్రజలకు 100 మొక్కలను పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి కాలిగా ఉన్న స్థలాలలో మొక్కలను నాటి నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని,వీరివిగా మొక్కలను పెంచి పచ్చదనాన్ని పెంపొందించాలని భావితరాలకు పర్యావరణాన్ని రక్షించిన వారమైతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం అని వాకర్స్ సభ్యులు ప్రతిజ్ఞ చేసినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ప్రముఖ సోము యాడ్స్ అధినేత అసోసియేషన్ సలహాదారులు నీలి శ్రీనివాస్, సెక్రేటరీ పుప్పి రామ్ రెడ్డి, జి సత్యనారాయణమూర్తి, ఎక్స్ సి టీ ఓ రవీందర్,ఓడ్నాల సత్యనారాయణ,కమల మనోహర్ రావు ప్రముఖ అడ్వకేట్, సభ్యులు వై, రామకృష్ణుడు, కేపీ. రాజ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్





**ప్రజా గొంతుక న్యూస్/రామగుండం**

పోలీస్ శాఖ కి అందించిన సేవలు అమోఘం.కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి.అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐ లను బుదవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఎం. రాజేంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్. 1981 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 43 సంవత్సరముల 14 రోజులు,ప్రసాద్ శర్మ సబ్ ఇన్స్పెక్టర్ 1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 11 నెలల, 8 రోజులు అబ్దుల్ సత్తార్ ఎస్ ఐ 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 29 రోజులు విధులను నిర్వర్తించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్లో వెళ్తే ప్రమాదాలకు పూర్తి బాధ్యత మీదే



**రామకృష్ణాపూర్ రెండవ ఎస్సై ఎన్ శ్రీనివాస్**

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారిపై తిమ్మాపూర్ సమీపంలో రాంగ్ రూట్లో ప్రయాణించే ప్రయాణికులకు రామకృష్ణాపూర్ పట్టణ రెండో ఎస్ఐ నూనె శ్రీనివాస్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాంగ్ రూట్లో ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎలాంటి ఇన్సూరెన్సులు వర్తించవని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రాంగ్ రూట్లో ప్రయాణించినప్పుడు ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నట్లు వారికి వివరించారు. ట్రాఫిక్ రూల్స్, పోలీసు వారు సూచనలు పాటించాలని కోరారు.

# వాటర్ ప్లాంట్ల పై చర్యల కై పెద్దపల్లి కలెక్టర్ కు పిర్యాదు



**ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 31**

మంథని ని వచ్చిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు మంథని మున్సిపల్ పరిధిలో అనధికారికంగా నిర్వహస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు పిర్యాదు చేశారు.మంథనిలో దాదాపు ఎనిమిది కి పైగా వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు.అదే విధంగా కనీస నియమ నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న నీటిని, కెమికల్ తో కూడిన నీటిని సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తున్నారు.వర్ష కాలం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. జిల్లాలో ఎక్కడ లేని విధంగా అధిక ధరలకు నీటిని విక్రయిస్తున్నారు.ఇట్టి అనధికారిక వాటర్ ప్లాంట్ల పై తగు చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,నాయకులు గొర్రెంకాల సురేష్,బావు రవి లు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా 75వ వన మహోత్సవ కార్యక్రమం.






**ప్రజా గొంతుక న్యూస్/రామగుండం**

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.ప్రతి ఒక్కరు "ప్రతి ఒక్కరికి ఒక మొక్క" అనే నినాదం తో మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా బుధవారం రోజున రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమత్యులతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. పచ్చదనం లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని, మొక్కల పెంపకంతో మానవ మనుగడ సాగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, మనల్ని మనం కాపాడుకోవడం కోసం , భావితరాలకు సమతుల్య వాతావరణం చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఇతరులతో కూడా చెట్లను నాటెల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్,రామగుండము మున్సిపల్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ , కమీషనరేట్ పరిధి సీఐలు లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సిపతి బానయ్య



**ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 31**

గత కొన్ని రోజులుగా పట్టణంలో కురుస్తున్న వర్షాలకు మంథని మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డు ఉస్మాన్ పుర లోని శైనాజ్ ఇల్లు కూలిపోగా బుదవారం రోజున మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్ల బృందం సందర్శించి కూలిన ఇంటిని పరిశీలించి, ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం స్థానిక తహసీల్దార్ రాజయ్య దృష్టికి తీసుకొని వెళ్లి భాదితురాలికి తక్షణ సహాయం కింద మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వి. కె. రవి, కొట్టె పద్మ – రమేష్, వేముల లక్ష్మి – సమ్మయ్య, నక్క నాగేంద్ర –శంకర్, స్థానిక మాజీ వార్డు సభ్యులు ఇనుముల సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎం. డి. వలీ,ఎం. డి. మహబూబ్, ఎం. డి. అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణపొందినపోలీసు అధికారినీసత్కరించిన...

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు.**

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.**





జోగులాంబగద్వాలజిల్లాపోలీస్,శాఖలోవివిధపోలీస్,స్టేషన్,లలోకానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ గా(34)సంవత్సరాలపాటు విధులు నిర్వర్తించి, బుధవారంపదవీవిరమణ చేసిన పి.విజయ్ భాస్కర్ రెడ్డి (గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్) నీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుజిల్లాపోలీస్,కార్యాలయంలోనిసమావేశపుహాలు నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఋ- కుటుంబాన్ని, వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ సేవలుఅందించడంగొప్పవిషయంఅని,అందుకు ఆయన వెనుకుండి నడిపించిన కుటుంబ సభ్యులకుఅభినందనలు తెలియజేశారు.పదవీవిరమణప్రతిఉద్యోగిజీవితంలోతప్పని సరి అని, పదవీవిరమణ పొందినపోలీసుఅధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులనుఅడిగితెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతోకలిసిసంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ తెలిపారు.భవిష్యత్తులోఏవిధమైన సహాయం కావాలన్నా వెంటనేతమనుసంప్రదించాలని జిల్లా ఎస్పీవారికి తెలియజేశారు.పదవీవిరమణఅనంతరం ప్రభుత్వం నుంచి వారికిచెందాల్సినజీపీఫ్ ,ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్,బిల్స్,ఎస్పీచేతులమీదుగాఅందజేశారు. ఇంకరావాల్సినబెనిఫిట్స్ నుకూడత్వరగాఅందేలా చూడాలనిసెక్షన్,అధికారులనుఎస్పిఆదేశించారు.ఈకార్యక్రమంలోగద్వాల రూరల్ ఎస్సైపర్వతాలు, సూపరింటెండ్స్,నాగేందర్,నయీం,హెడ్కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాటల యుద్ధం.



**ప్రజా గొంతుక న్యూస్/ హైదరాబాద్**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సభలో ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధ తారాస్థాయికి చేరింది. సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడు సభకేరారు.. కేటీఆర్ మాత్రం ప్రభుత్వా నికి సహకరిస్తామంటే ఎలా నమ్మాలి? అంటూ ప్రశ్నించారు. ఆ అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు..వారి మాటలు వింటే కేటీఆర్ జూబ్లీబస్టాండ్ ముందు కూర్చోవాల్సి వస్తుంది అంటూ సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశిస్తూ రేవంత్ వ్యాఖ్యా నించారు. దీంతో అసెంబ్లీలో గందర గోళ పరిస్థితి ఏర్పడింది. రేవంత్ వ్యాఖ్యలపై సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఒక తమ్ముడుగా రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాను. కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుం ది.. సీఎం స్థాయికి వెళ్తావ్ అని నేను ఆశీర్వదించాను. కానీ, ఆయన నన్ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నాడు. నన్ను ఎందుకు అవమాని స్తున్నావ్.. నేను ఏం తప్పు చేశా? నేను ఏం మోసం చేశా అంటూ రేవంత్ రెడ్డిని సబిత ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి.. నాఇంటిపై వాలడానికి వీలులేదని చెప్పారు.. ఈ రోజు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ను ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారంటూ రేవంత్ రెడ్డిని సభితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.సబిత ఇంద్రారెడ్డి వ్యాఖ్య లకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు చర్చ ఉంటుం ది. వ్యక్తిగతంగా జరిగిన చర్చను సబితక్క సభలో పెట్టింది. నువ్వు కాంగ్రెస్ లోకి వస్తే ముఖ్య మంత్రివి అవుతావని సబితక్క నాకు చెప్పింది.నిజమే కాని మల్కాజ్ గిరి పార్ల మెంట్ నుండి పోటీ చేయ మని నాకు సబితక్క చెప్పి తాను బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళింది. నన్ను మోసం చేసిన సబిత క్కతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ కు చెప్పాను. నేను చెప్పే మాట నిజమా కాదా? సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి. గవర్నర్ ను రిసివ్ చేసుకొని తిరిగి వచ్చి అందరికీ సమాధానం చెప్తానని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు మళ్ళీ నిరాశే.



**ప్రజా గొంతుక న్యూస్/న్యూ ఢిల్లీ**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బుధవారం మరోసారి నిరాశ ఎదురైంది. ఈ స్కామ్‌కు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణ లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ,అరెస్ట్ చేసిన కేసులో కవిత జ్యుడిషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు మరోసారి పొడిగించింది. ఆగస్ట్ 13 వరకు జ్యూడిషి యల్ రిమాండ్ పొడిగిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఇవాళ్టితో కవిత జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను న్యాయస్థానంలో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నదని.. ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించా లని ఈడీ తరుపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవితకు మరో 14 రోజుల జ్యుడిషి యల్ రిమాండ్ విధించింది.

# రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్ కు పూర్వవైభవం..

**మెరుగైన సేవలు అందిస్తాం..ఎంజీఎం జి.సుభాష్..**




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )జూలై 31 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం మాట్లాడారు.ఈ సందర్భంగా..దేశంలో ప్రభుత్వ రంగ స%శీ%స్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు.టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తూ%శీ%దన్నారు.ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పూర్తిస్థాయిలో సిగ్నల్స్,ఇంటర్నెట్ స్పీడ్,సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు.వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్ డి ఓ పి బానోత్ సక్రు, ఎస్ డి ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జి టి ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జేఈ లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి,బాలాజీ,నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి పై అవగాహన సదస్సు....




ప్రజా గొంతు న్యూస్ (ప్రతినిధి) జులై 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం పెనగడప గ్రామపంచాయతీ లో బుధవారం వై ఆర్ జి సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ ఎయిడ్స్ పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం లింక్ వర్కర్ సూపర్వైజర్ కావేరి మాట్లాడుతూ అనేక రకాల కలుషిత సూదుల వలన కలుషిత చిరంజీవులు వాడడం వలన కలుషిత రక్త మార్పిడి జరగడం వలన లైంగిక సంబంధాల వలన హెచ్ఐవి సోకే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్ఐవి పై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యపరంగా ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సంబంధిత రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాతో మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ జి దేవి పంచాయితీ సెక్రటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఆసుపత్రిని సీజ్




ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జులై 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (కొత్తగూడెం ) ప్రయివేటు మరియు రక్త పరీక్ష కేంద్రాలు తప్ప కుండా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ పేర్కొన్నారు .ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్. ఎల్. భాస్కర్ కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం పట్టణ శ్రీ అమృత దీప ఆర్థోపెడిక్ ప్రయివేటు ఆసుపత్రి ఎటువంటి అనుమతులు లేకుండా ఆస్పత్రిని నిర్వహించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం జరిగినది. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఆయుష్, అలోపతి, నేచరోపతి, యునాని, ఫిజియోథెరపీ, అన్ని రకాల ప్రయివేటు ఆసుపత్రులు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని, లేని యెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట పిఓ.ఎన్.ఎసిడి డాక్టర్ మధురం, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిద్దిన్ ఉన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్తులకు అవగాహన




**ప్రజా గొంతుక/ కేసముద్రం/ జులై/ 31**

జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని %గ్లానూ% స్కూలు లో కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ మరియు సిబ్బందితో కలిసి నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గుడంబ,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్.ఐ మురళీధర్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముదనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్

**తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్**

**ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31**





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్ రెడ్డి నేటితో పదవీకాలం ముగియడంతో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ పాల్గొన్నారు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్ రెడ్డి పదవి కాలం అయిపోయిన కారణంగా మాట్లాడుతూ... మోహన్ రెడ్డి ఉన్నను రోజులు ప్రతి ఒక్కరిని డ్రైవర్లను కండక్టర్లను చాలా బాగా చూసుకోవడం జరిగింది స్వయంగా నేను వెళ్లి అడుగుతే కొన్ని గ్రామాలకు బస్సులు వేయడం జరిగింది అలాంటి మనిషి పదవి కాలం ముగించడం చాలా బాధాకరం అలాగే గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్టీసీ మహేశ్వరం డిపో ఆదాయంలో నెంబర్ వన్ గా నిలిచిందని తెలియజేశారు. మోహన్ రెడ్డి వీడ్కోలు సమావేశంలో తన స్వయంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ... అందరికీ భోజన ఏర్పాట్లు చేస్తూ.. స్వయంగా అతనే భోజనం వడ్డిస్తూ... తన కుటుంబ సభ్యులందరితో అక్కడ ఉన్న దేవాలయంలో పూజలు చేసుకుని సభలోకి రావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆర్టిసి మేనేజ్ మేనేజ్మెంట్ మరియు డ్రైవర్లు కండక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మధిరలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, ధరణి సమస్యల అమలుకై,బుధవారం మధిర తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎం ఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సీనియర్ అసిస్టెంట్ కూ ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశించి అఖి లభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కోలేటి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. తాము వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై, పెండ్లిల్లయి, వేరుపడి, ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటికోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పి స్తుందని ఆయన అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై,ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వేయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబు కాలండర్ విడుదల చేయాలని, పో డు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీజిల్లానాయకులు సి వై పుల్లయ్య, కె అర్జున్ రావు మధిర మండల కార్యదర్శి యల్లదండి బాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలి.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




సుల్తానాబాద్ పట్టణం లో ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపర్ ఇండెంట్ మాధవి లత ను కలిసి సరియాన వైద్యం ప్రజలకు అందించామని కోరిన

పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష . ఉష మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్క వ్యక్తికి కావాల్సింది వైద్యం అందరికీ నాణ్యతమైన వైద్యం ఉండాలంటే మెడికల్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎంతో చక్కగా పనిచేయాలే కానీ నిన్న రాత్రి ఒక మహిళకి బైక్ తగిలి కింద పడిపోవడం జరిగింది, ఆమె సుల్తానాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్తే కనీసం ఒక ఇంజక్షన్ కూడా వేయలేదు పట్టణంలో ఉన్న ఆసుపత్రి కేవలం 30 పడకల ఆసుపత్రి అనే పేరు మాత్రమే కానీ ఎలాంటి ఫెసిలిటీస్ లేవని ప్రజలు చెబుతున్నారు. 30 పడకల హాస్పిటల్ ఉన్నా కూడా మళ్లీ కరీంనగర్ కి వెళ్ళవలసి వస్తుంది అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి చాలా తేడా ఉందని చెప్పుకొచ్చారు కెసిఆర్ ప్రభుత్వంలో బిడ్డకి జన్మనిచ్చిన తల్లులకు కేసీఆర్ కిట్టు వారి పోషికాహారానికి కావలసినంత ఆర్థిక సదుపాయం కల్పించారు .నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రజలకు సరైన వైద్యం కూడా అందించలేకపోతున్నారు , బ్లడ్ టెస్ట్ చేయడానికి కూడా ఎవరూ లేరు అనే పరిస్థితి లో ఉన్నది ఈ ప్రభుత్వం.ప్రజల మంచి కోరుతూ వైద్య సదుపాయానికి కావాల్సిన బడ్జెట్ ని ఇంకా పెంచాలి గాని నేడు వైద్యానికి సంబంధించిన బడ్జెట్ ని తగ్గిస్తున్నారుప్రజల ప్రాణాలు పోతే పోనీ అంటూ నిర్లక్ష్య ధోరణి దిశగా ఆలోచించి ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన చికిత్స లేకుండా చేసి ప్రవేట్ ఆసుపత్రికి వెళ్లాలని పేద ప్రజల పైన కుట్రపూర్తంగా బడ్జెట్ వైద్యానికి కేటాయించలేకపోతున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితమైన మోసంలో

1 వైద్య రంగం లో 910 కోట్ల రూపాయలను బడ్జెట్ తక్కువచేశారు.

2 , కెసిఆర్ కిట్టు బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు అందడం లేదు ముఖ్యంగా అందకపోవడానికి కారణం కేసీఆర్ అనే పేరు ఉంది అని కెసిఆర్ కిట్టు అందించడం లేదు

3 ఆడబిడ్డ పుడితే 12 వేల రూపాయలు మగ బిడ్డ పుడితే ఎనిమిది వేల రూపాయలు ఇవ్వడం జరిగింది, బిఆర్ఎస్ ప్రభుత్వం లో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి సదుపాయాలు లేవని చెప్పడం జరిగిందినేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కూలీ తీసుకొని ప్రజలు ప్రభుత్వ ఆసుపతీలలో సరైన వైద్య సదుపాయాలు లేవని ప్రైవేటు హాస్పిటల్ లో వారు కష్టపడ్డ డబ్బులతో మందులు తీసుకోవడం జరుగుతుంది ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఇఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఎండి వాహిద్,చిన్న కాల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్,సుల్తానాబాద్ బిఆర్ఎస్ యూత్ ఆరెపల్లి ప్రశాంత్, గోసుకుల కుమార్, కల్వల రాజు, అర్జున్, శ్రావణ్, సాగర్, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జిల్లా గ్రంధాలయ అధికారి కొండూరు వెంకట సీతారామ శాస్త్రి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కోశాధికారి రవికుమార్జిల్లా గ్రంధాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా గ్రంధాలయ అధికారి, ఎఫ్ఎసి కార్యదర్శి, గ్రంధ పాలకులు కొండూరు వెంకట సీతారామ శాస్త్రి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం జిల్లా గ్రంధాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కోశాధికారి రవి కుమార్ పాల్గొని సీతారామ శాస్త్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ అభివృద్ధి కోసం సీతారామ శాస్త్రి విశేషమైన సేవలు అందించారని అన్నారు. గ్రంథాలయంలో నిరుద్యోగ యువతకు కావలసిన పుస్తకాలు అందుబాటులో వుంచి, వారికి కావలసిన సదుపాయాలు అందించారని అన్నారు. గ్రంధాలయాలు విజ్ఞాన, ఉద్యోగ సముపార్జన కేంద్రాలని, అటువంటి చోట పదిమందికి ఉపయోగడే విధంగా సీతారామ శాస్త్రి విధులు నిర్వహించారని తెలిపారు. ఉద్యోగులను ఆప్యాయంగా పిలిచేవారని, జిల్లా లోని గ్రంధాలయ ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఆదుకునే వారని అన్నారు. ఉద్యోగ విరమణ తరువాత వారు భగవంతుని ఆశీస్సులతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంధాలయ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులు సీతారామ శాస్త్రి ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగ సంఘం నాయకులు నర్సింహ రెడ్డి, శ్రవణ్ కుమార్, నాగేశ్వరరావు, ఎల్ ఎన్ రెడ్డి, శుక్లా దేవి, ఇంఛార్జ్ బాలమ్మ, లైబ్రేరియన్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, రంగారావు, విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వరస అత్యాచార ఘటనలపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్..

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31 చిక్కిరి శ్రీకాంత్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసలు ఏం జరుగుతుందో అర్థ కావడం లేదంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో మహిళల గురించి మాట్లాడి 48గంటలు కాకముందే వరస అత్యాచార ఘటనలు వెలుగు చూడడం విచారకరమని సబితా అన్నారు. ఈ ఘటనలు తనను తీవ్రంగా కలచివేసినట్లు ఆమె చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయంటూ ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నాయని ఆమె చెప్పారు.వనస్థలిపురం పీఎస్ పరిధిలో సాఫ్ట్వేర్ ఇంజినీర్పై సామూహిక అత్యాచారం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పార్టీ పేరుతో మద్యం మత్తులో యువతి స్నేహితుడు, మరో వ్యక్తి కలిసి ఆమెపై అత్యాచారం చేయడాన్ని మాజీ మంత్రి ఖండించారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరగా పట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఓయూ పీఎస్ పరిధిలో ప్రయాణికురాలిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్ డ్రైవర్ అఘాయిత్యం చేయడాన్ని సబితా దుయ్యబట్టారు. నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు వెళ్తున్న బస్సులో మహిళ నోట్లో గుడ్డలు కుక్కి మరీ అత్యాచారం చేయడంపై ఆమె ఆగ్రహించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగురాలిపై అత్యాచార ఘటనను కూడా మాజీ మంత్రి ఖండించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవైందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కళ్లు తెరిచి అత్యాచార ఘటన జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.మరోవైపు హైదరాబాద్లో ప్రేమ పేరుతో స్వామి అనే వ్యక్తి యువతిని అత్యాచారం చేసి ముఖం చాటేయడంపై మాజీ మంత్రి ఆగ్రహించారు. ఛత్తీస్గఢ్కు చెందిన యువతిని ఫేస్బుక్లో పరిచయం చేసుకుని హైదరాబాద్ రప్పించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేశాడు. తర్వాత ఆమెను మోసం చేసి ఆస్ట్రేలియా వెళ్తుండగా పోలీసులు నిందితుడిని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై మాజీ మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు..

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి విద్యారత్న అవార్డు

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి విద్యారత్న అవార్డు వరించింది. ఈ అవార్డును హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ నందు స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ భీమపంగు విజయ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో పలువురు సత్కరించారు.ఈ సందర్భంగా డా.దివ్యమూర్తి మాట్లాడుతూ విద్యా రత్న అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు తనకు 40 అవార్డులు వచ్చాయని తెలియజేశారు. తన స్పీచ్ తో పలువురిని ఆకట్టుకున్నారు డా.దివ్యమూర్తి . ఇప్పటివరకు 68 చోట్ల సన్మానం జరిగిందని డా.దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని సుగుణ, ఊటుకూరి రాణి, కనుకుంట్ల జానకమ్మ, దుగ్గి అనిత, చల్లా గీత, పద్మారెడ్డి, లక్ష్మి, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, సిద్దెల గురునాథం, కట్టకోల వెంకటేశ్వర్లు, సూరే పల్లి జ్ఞాన రత్నం, నాగమణి, చిలక బత్తిని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అనుముల మండల పరిధిలో ఐదు గ్రామాల కు 6:00 గంటలు విద్యుత్ నిలిపివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం లో ఈ రోజు గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హాలియా సబ్ స్టేషన్ నందు యల్ వి -1 బ్రేకర్ మరియు అనుముల ఫీడర్ బ్రేకర్ మార్పిడి ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ఇబ్రహీంపేట, పాలెం,అనుముల, అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్ గ్రామాలకు సప్లై నిలిపివేయబడును. కాబట్టి ఇట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకు కలిగిన అంతరాయమునకు సహకరించగలరని మనవి.ఎ.బాలు ఎ.ఇ, హాలియా విద్యుత్ శాఖ.

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి ఘన సన్మానం







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురంమండలంలోని జగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయులు తిరునగరి భాస్కర సూరి ని బారాజల కర్మాగార ఉద్యోగి,ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలోని జగ్గారం పాఠశాలలో తొమ్మిదేళ్ల సుధీర్ఘ విద్యా బోధనలో అనేకమంది విద్యార్థులను పై చదువులకు పంపడంలో కీలక పాత్ర పోషించారు.ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్**

**ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:**



విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకుండా డిపో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ అన్నారు.డిపో అధికారుల తీరును నిరసిస్తూ ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్థానిక డిపో కార్యాలయాన్ని ముట్టడి నిర్వహించారు.పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది.అనంతరం స్థానిక ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై రెండున్నర నెలలు గడుస్తున్నా కనీసం విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం దారుణం అన్నారు.బస్ లు రాక అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల గోలను డిపో అధికారులకు విన్నవించుకున్న పట్టీ పట్టనట్టు విడిచి పెడుతున్నారని మండిపడ్డారు.ముట్టడిలో భాగంగా అక్కడ ఉన్న అధికారులు విద్యార్థుల పైన దురుసుగా ప్రవర్తించి తోపులాటలు జరిగే క్రమంలో అక్కడున్న పోలీస్ సిబ్బంది మా కాలర్ పట్టుకున్నారని కాలరు పట్టుకొని ఇబ్బందులు పెట్టారని పోలీసులు స్థానిక ఎస్సై కి చెప్పి కేసులు పెడతామని దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేశారు.ఆ పద్ధతిని మార్చుకోవాలని అబద్ధాలు చెప్తే ఊరుకోబోమని వారికి భయపడే వాళ్ళం కాదని హెచ్చరించారు.విద్యార్థులు భారీ ఎత్తున నినాదాలతో వాళ్ళ సమస్యలను గొంతు ఎత్తారని తక్షణం సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు వల్ల విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ప్రయాణికులు ఏ చిన్న పనికి వెళ్లాలన్న బస్సులో ఉన్న ప్రయాణం చేయడం వల్ల విద్యార్థులు ఫుట్పాత్ మీద నిలబడి ప్రయాణం చేస్తే వారికి జరగడానికి ప్రమాదం జరుగుతూ ఎవరూ బాధ్యులని ప్రశ్నించారు.కాబట్టి విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.కొంతమంది విద్యార్థులు బసౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాలలో ప్రయాణాలు చేస్తున్నారని దాని ద్వారా జరగరాని అపాయాలు జరుగుతున్నాయని అప్పుడు ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందని ముందుగానే ఆలోచన చేయాలన్నారు.విద్యార్థులకు సకాలంలో బస్సులు రాకపోవడం వల్ల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని తండాల నుంచి గుడారాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు.రెండు మూడు రోజుల్లో యధావిధిగా బస్సులను పంపకపోతే పెద్ద ఎత్తున ప్రతి గ్రామాలలో బస్సులను ఆపి ఆందోళన కార్యక్రమాలు చేపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల రమేష్,దుంపల విగ్నేష్,జిల్లా కమిటీ సభ్యులు మోహన్,ఆర్య,రాజేష్,శ్రీనాథ్,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుడు మిద్దపాక సుధాకర్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:



సీపీఎం జనగామ పట్టణ నాయకులు కామ్రేడ్ మిద్దెపాక సుధాకర్ సేవలు పోరాటపటిమ ఎంతో స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి మాకు కనకారెడ్డి అన్నారు.సుధాకర్ ప్రథమ వర్ధంతి సభ బుధవారం ధర్మకంచ అంబేద్కర్ కమిటీ హాల్లో జరిగింది.ఈ సందర్భంగా సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన వర్ధంతి సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మిద్దెపాక సుధాకర్ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు కమ్యూనిస్టుగా జీవించాడు.కడు పేదరికంలో ఉండి ఎన్ని కష్టాలు ఎదురైనా ఎంతోమంది ఎన్నో ప్రలాభాలకు గురిచేసిన మొక్కవోని ధైర్యంతో పార్టీలో పని చేశాడని అలాగే ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షునిగా కళా రంగంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా దళితుల సమస్యల మీద పనిచేశాడని తెలిపారు.తనదైన శైలిలో పార్టీ పద్ధతులకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాడన్నారు.సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని నీతి నిజాయితీగా నిబద్ధతతో అంకితభావంతో పార్టీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేసేవాడని వారు కొనియాడారు.ఇండ్లు,ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు విద్య వైద్యం కోసం అనేక సందర్భాలలో పోరాటాలు నిర్వహించడంలో ముందు అగ్రభాగాన నిలబడ్డాడని ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,పోత్కనూరి ఉపేందర్,నాయకులు బోట్ల శేఖర్,పూజారి ఎల్లయ్య,సురేష్ పాస్టర్లు డాక్టర్ రెవరెండ్,పాలమాకుల ఫిలిప్,డాక్టర్ రెవరెండ్ నల్ల జాన్, బారాస నాయకులు ఉడుగుల కిష్టయ్య,మల్లిగారి రాజు,తిప్పారపు విజయ్,కాంగ్రెస్ నాయకులు బోట్ల నర్సింగరావు,మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లిగారి మధు కుటుంబ సభ్యులు మిద్దెపాక డేవిడ్ స్టాలిన్ లెనిన్ తల్లి రావులమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కె పురంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

ముఖ్యమంత్రి సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణ చెప్పాలి పెండ్యాల నాగేష్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31



నిండు శాసనసభలో మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు వెంటనే క్షమాపణ చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో సబిత ఇంద్రరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లో అరవింద శర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ బీఫామ్ పై పోటీ చేసి గెలిచిన సబితా ఇంద్రారెడ్డినీ విమర్శించారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ బీఫామ్ పై గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్న వారందరితోటి వెంటనే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పీఠంలో కూర్చోవడానికి మహిళలే ప్రధాన కారణమని, అలాంటి మహిళలని విమర్శించడం బాధ పెట్టడం తగదన్నారు. వెంటనే తెలంగాణ మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, గౌడుగు శ్రీనివాస్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, మంత్రి రవీందర్రావు, కంచర్ల శేఖర్, జగన్మోహన్ రెడ్డి, శ్యామ్ గుప్తా, శ్రీరాములు,జహీర్, మురళీధర్ రెడ్డి నవీన్ గౌడ్ అనురాధ రోజా , జయమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పొరపాటులను సవరించాలి

మండల బీజేపీ అధ్యక్షులు జెమిని సురేష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులు జెమిని సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఓటర్ లిస్ట్ పొరపాటులపై స్థానిక తహసీల్దార్ మురళీధర్ కు మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్వో ల నిర్లక్ష్యం వల్ల తప్పుల తడకగా ఓటర్ లిస్ట్ ఉందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఈ పొరపాటు వల్ల గ్రామాల్లో ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్ లిస్ట్ ఆయా వార్డులలో ఉండడం ఒక ఎత్తు అయితే వేరే గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్లు కుల్కచర్ల మండల కేంద్రంలో ఉండటం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని తెలిపారు. చాపలగూడెం ఎత్తుకాల్వ తండాకు సంబంధించిన ఓటర్ల పేరు కులకచర్ల మొదటి వార్డులో ఉండడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు.అదేవిధంగా ఒక వార్డుకు సంబంధించిన ఓటర్స్ పేరు ఇంకొక వార్డ్ లో ఉండడం వల్ల స్థానికంగా పోటీ చేసే అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.మండల కేంద్రంతో పాటు చాలా గ్రామాల్లో ఇదే విధమైన ఓటర్ లిస్టు ఉండడం వల్ల ఇబ్బంది అవుతుంది కాబట్టి ఇట్టి సమస్యను పరిష్కరించాలని విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మాజి సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏదుల సంతోష్ గౌడ్, మామిళ్ళ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీ విరమణ



ఎస్సారెస్పీ ఈఈ శశిభూషణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విరమణ అనంతరం కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శశి భూషణ్ అన్నారు. ఎస్సారెస్పీ హుజురాబాద్ డివిజన్ పరిధిలో పంపు ఆపరేటర్ గా పనిచేసిన ఉపాసి సురేందర్ జూలై 31న పదవి విరమణ పొందారు. కాగా బుధవారం సురేందర్ ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈఈ శశిభూషణ్ మాట్లాడుతూ..విశ్రాంత జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి, మనసుకు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ లు హరి ప్రసాద్, ప్రసాద్, ఏఈలు రవి చందర్, అనిల్ రెడ్డి, పూర్ణచందర్ సహచర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో గల రాజవరం మేజర్ కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ మేజర్ పరిధిలో గల గ్రామస్తులు మాట్లాడుతూ రైతులకు అండగా ఎల్లప్పుడూ సేవలందిస్తున్న ప్రజానాయకుడు బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.బుసిరెడ్డి పాండురంగా రెడ్డి పిలుపు మేరకు పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, కాలసాని చంద్రశేఖర్ యాదవ్, మాజీ నీటి సంఘం ఛైర్మన్ కూన్ రెడ్డి లింగారెడ్డి, కూన్ రెడ్డి రాంరెడ్డి , వర్కాల వెంకట్ రెడ్డి, నెమలి పెద్దిరెడ్డి,నెమలి దుర్గారెడ్డి,మెండే శివ, పోలేపల్లి చిన మైసయ్య,మేకల వెంకన్న,జానిమియా,రమావత్ పాండు,రమావత్ బాలు,రమావత్ నాగు, శంకర్ నాయక్,పల్లె బోయిన కోటయ్య,శ్రీకాంత్ రెడ్డి,వెంకటరెడ్డి, భాస్కర్ నాయక్,పల్ రెడ్డి వెంకటరెడ్డి, కాకునూరి లక్ష్మా రెడ్డి, కోడుమూరు సైదిరెడ్డి,తిక్కనబోయిన వెంకటేశ్వర్లు,బైరు లక్షమయ్య,కుంటిగొర్ల భిక్షం,అనుముల కోటేష్ మరియు తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో.

**బిజెపిని గెలిపించాలి**

**ఏలే చంద్రశేఖర్**



యాదాద్రి భువనగిరి జులై 31 ప్రజా గొంతుక ప్రతినిధిభువనగిరి పట్టణంలో నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏళ్ల చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్ ,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , పట్నం కపిల్ , బద్దం బాల్ రెడ్డి మేడి కోటేష్ ,కౌన్సిలర్లు, లక్ష్మీనారాయణ గౌడ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు, రత్నపురం శ్రీశైలం, దాసరి స్వామి, నగేష్, ఉడత భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం... కేటీఆర్ దిగజారుడు కి నిదర్శనం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, త్వరలో బిఆర్ఎస్ లో చేరుతున్నారనే తప్పుడు ప్రచారం చేయడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనమని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల శోభన్ బాబు అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పార్టీ మారుతున్నారని ప్రచారంలో నిజం లేదని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆయన నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో రుణమాఫీ చేయడం చేతకాక రైతులను మోసం చేసిన కెసిఆర్, కేటీఆర్ లు, ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తే, తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగం మొత్తం సంబరాలు చేసుకుంటుంటే ఓర్వలేక ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ లోకి వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిరిగి పార్టీలో చేరుతున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి, పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు కి పరిమితం చేసి మూడో స్థానం ఇవ్వడంతో, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు తిరిగి బిఆర్ఎస్ లో చేరడానికి అమాయకులు కారని, మిగిలిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేరకుండా ఎలా కాపాడుకోవాలో తెలియక, ఇటువంటి తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావ అని, దాంట్లో ఎవరూ ప్రయాణం చేయలేరని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రేవంత్ సర్కార్ కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నాయకత్వంలో మండలంలో మెజారిటీ పంచాయతీలు గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## తపాలాశాఖ సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ అనంతరామ్ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 31/07

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పరకాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ అనంతరామ్ నాయక్ సూచించారు బుధవారం గట్ల కానిపర్తి లో తపాల శాఖ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు అధిక వడ్డీని, పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు పేద మధ్య తరగతి ప్రజలకు పొదుపు మేలు చేస్తుందన్నారు ఈ అవగాహన సదస్సులో శాయంపేట ఎస్ పి ఎం జీవన్ రావు,ఐపిపిబి ఎగ్జిక్యూటివ్ సముద్రాల లింగమూర్తి, సిబ్బంది సంతోష్ జగదీష్ అరుణ్ హైమావతి అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ పదవి విరమణ




మారంరెడ్డి నీలమణి మోహన్ రెడ్డి పదవి విరమణ

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31

మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపో మేనేజర్ నేడు పదవి విరమణ పొందడం జరిగింది తెలంగాణలోనే గత సంవత్సరంలో మహేశ్వరం డిపో ఆర్థికంగా ముందంజలో కొనసాగించడం ఎవరొచ్చి అడిగినా మా గ్రామానికి బస్సు లేదని వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించిన వ్యక్తి మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల వైపు ఆలోచన చేస్తూ అలాగే ఆర్టీసీ సిబ్బందిపై ఎవరు ఎలాంటి దుర్భాషలాడిన ఎలాంటి సంఘటనలు చేసిన వెంటనే స్పందించడం తిరుగులేని వ్యక్తిగా కొనసాగించడం జరిగింది మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... నాపైన ప్రేమ ఆప్యాయత చూపినందుకుగాను అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ... ఆర్టీసీని ఇంకా బలోపేతం చేయాలి. నాలాంటి వాళ్లు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కానీ మీరు ఎప్పుడు ఇక్కడే ఉండి డ్యూటీ చేస్తూ ఉంటారు కాబట్టి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని సూచించారు... మొదటగా ఆర్టీసీ సిబ్బందికి వచ్చిన అతిథులకు అందరికీ భోజన ఏర్పాట్లు చేసిన వెంటనే అక్కడ ఉన్న దేవాలయంలోనే పూజలు నిర్వహించి. కుటుంబ సమేతంగా.. స్టేజ్ పైకి రావడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో.. ట్రాఫిక్ సిఐ అంజమ్మ, వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, అక్కర్ పాషా, జితేందర్, మల్లేష్,కృష్ణ కుమార్, శ్రీశైలం కిషోర్ ప్రమీల లింగం, రమేష్, లోకేష్, శ్రీను, ప్రభాకర్, గణేష్, యాదగిరి, విట్టల్, ఆనంద్, డిపో ఉద్యోగులు డిఎం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంట్రోల్ రూమ్ లో నిర్వహిస్తున్న సేవలు గురించి అక్కడున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ద్వారా వరద ప్రవాహం కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు.కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహణ సదస్సు



ప్రజాగోంతుక న్యూస్ గుర్రంపోడు

విద్యార్థులు డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గుర్రంపోడు యస్ ఐ శివప్రసాద్ అన్నారు బుధవారం మండల కేంద్రము లో ని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహణ సదస్సు నిర్వహించారు అనంతరం మిషన్ పరివర్తన్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్య క్రమం లో ప్రిన్సిపల్ అపర్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా సోయం జోగారావు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఎల్ఐసి జీవిత బీమా సంస్థ ఏజెంట్గా పని చేస్తూ దుమ్ముగూడెం మండలం భీమవరం గ్రామానికి చెందిన సోయం జోగారావు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా బుధవారం సికింద్రాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో సర్టిఫికెట్ అందుకున్నారు. వ్యక్తిత్వ వికాస తరగతులకు, పర్సనాలిటీ డెవలప్మెంట్, వర్క్ లైఫ్ బ్యాలెన్స్, బ్యూటీ ఫుల్, టెక్నాలజీ,కాంటెంట్




క్రియేషన్, అబ్జర్వేషన్స్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, గోల్ అచీవ్మెంట్, మేనేజ్మెంట్ కమ్యూనికేషన్ స్కిల్స్, ఇలా పలు రకాలైన అంశాల మింద నెల రోజులపాటు సాగిన ఆన్లైన్ లో శిక్షణ తీసుకొని, రెండు రోజులు పాటు సికింద్రాబాద్ "మినర్వా గ్రాండ్" హెూటల్ ఆఫ్లైన్ శిక్షణ తరగతులను కూడా పూర్తి చేసుకున్నారు. ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తూ, విద్యార్థులకు సమాజ సేవ చేయాలనే దృక్పథంతో ఈ శిక్షణ తీసుకోవడం జరిగిందని సోయం జోగారావు తెలిపారు. అదేవిధంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తూ, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న యువతీ, యువకులకు ఏ ఉద్యోగం లేక ఒక గోల్ తెలియక, ఉద్యోగ సాధనకు ఏ మార్గంలో వెళ్లాలో తెలియక, అవగాహన లేక తమ తల్లిదండ్రులతో ఉపాధి హామీ పనులకు, వ్యవసాయ పనులకు వెళ్తున్నారని, అటువంటి వారికి ఈ కమ్యూనికేషన్స్ స్కిల్స్, గోల్డ్ సెట్టింగ్, ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, ట్రైనర్ సినీ యాక్టర్ కె.వి ప్రదీప్, బంధం టీం సుధీర్, శ్రీనాథ్ కు సోయం గంగరాజు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల టీ జే యూ నేతలు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి రహమాన్ పుట్టిన రోజు వేడుకలు భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఆత్మకూరు మండల టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు శాలువతో టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ శాలువతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు .

## మీర్ ఖాన్ పేట గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు చల్లా నరసింహారెడ్డి

ముఖ్యఅతిథిగా.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31(చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేపు అనగా 01//08//2024 గురువారం సాయంత్రం4:00 గంటలకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడంకోసం మొట్టమొదటగా "స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ" ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.కావున ప్రజా ప్రతినిధులు..కాంగ్రేస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొనవల్సిందిగా విజ్ఞప్తి!ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు రాగలరని మనవి

ఇట్లు

చల్లా నర్సింహా రెడ్డి

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

# టి జె యు ఆధ్వర్యంలో నారి శక్తి అవార్డు గ్రహీత జర్నలిస్ట్ చంద్రకళ రెడ్డి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నారీ శక్తి అవార్డు గ్రహీత ,కంది శశిధర్ ఫౌండేషన్ చైర్మన్,టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మీయ సన్మాన సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ కంది చంద్రకళ రెడ్డికి నారీ శక్తి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గా , టీ జే యూ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వారు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు . వారికి టీ జే యూ యాదాద్రి జిల్లా తరుపున శుభాకాంక్షలు తెలిపారు . నారీ శక్తి అవార్డుకి ఎంపిక కావడం అంత మాములు విషయం కాదు అని నాంచారి పేట గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు . అక్కా అని పిలిస్తే నేను వున్నా అని భరోసా ఇస్తూ ఎంతో మందికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు , బియ్యం , నగదును వారికి తోచినంత సాయం అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొంటున్న కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి దంపతులు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు . నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ టీ జే యూ ఆధ్వర్యంలో నాకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా కి మరియు జిల్లా కమిటి సభ్యులకు , వివిధ మండలాల నుంచి విచ్చేసిన టీ జే యూ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,మహమ్మద్ యూసుఫ్,మొహమ్మద్ రహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి సత్తి రెడ్డి, మహేష్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ లు, ఆలేరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుండాల మండల అధ్యక్షులు నరేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, ఆత్మకూరు గడ్డం నాగరాజు, మోటకొండూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాజాపేట అధ్యక్షులు శ్రీనివాస్,అడ్డగూడూర్ మండల అధ్యక్షులు సుధాకర్, గుండాల మండలం కార్యదర్శి హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి. బట్టి విక్రమార్క దిష్టిబొమ్మలు దహనం

మాజీ మంత్రి సబితాఇంద్రరెడ్డికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకి రోజు నిరసనలు తెలియజేస్తూనే ఉంటాం ఆర్కల కామేష్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31 (చిక్కిరి శ్రీకాంత్)






అసెంబ్లీలో మాజీమంత్రి,మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు.సబితమ్మను సీఎం రేవంత్ రెడ్డి అవమానపరిచినందుకు నిరసనగా సీఎం దిష్టి బొమ్మ దహణం బాలాపూర్ చౌరస్తాలో సాయంత్రం 06:00గంటలకు నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా మీర్పేట్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఆర్కాల కామేష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పేవరకు,నిరంతర కార్యక్రమాలు ఉంటాయి మహిళలను అఘోరపరిచినటువంటి ఈ ప్రభుత్వం, ఎక్కువ రోజులు కొనసాగదు మహిళల అగ్రహానికి గురిగాక తప్పదు ఖబర్దార్ రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం, మంత్రి బట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో... మీర్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్,,ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు,కాంటేస్తేడ్ కార్పొరేటర్లు, సభ్యులు,బి.ఆర్.యస్ పార్టీ, దిండు భూపేష్ గౌడ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వీరు రెడ్డి విజయలక్ష్మి లతా, సురభి లత, భరత్ నర్సిరెడ్డి, కార్పొరేటర్ లు బొక్క రాజేందర్ రెడ్డి, ఏనుగు అనిల్ యాదవ్, సిద్దల పెద్ద బీరప్ప, మాధవి,యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, యాదగిరి, గోపి యాదవ్, బషీర్,జంగయ్య, మహేందర్, వెంకటేష్, వేముల భాస్కర్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు..

ఇట్లు
అర్కల కామేష్ రెడ్డి
మీర్ పెట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు

## ఆడబిడ్డలపై రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ దిష్టిబొమ్మల దహనం - కేటీఆర్

ప్రజా గొంతుక మహేశ్వరం జులై31

పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా రేపు ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపైన, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికీ మనసులను నోప్పించాయని.. జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళకు, ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని కేటీఆర్ అన్నారు. అధికారం అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉన్నదని తెలిపిన కేటీఆర్, రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలకు నిరసనగా రేపు ఆయన దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. దిష్టిబొమ్మల దహనంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా... ప్రతి ఒక్కరు రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు:: వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్బిఐ



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 31: ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించి నప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్బిఐ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు పేర్కొన్నారు.

బుధవారం ములుగు జిల్లా కేంద్రం లోని ఎస్ బి ఐ మొదటి అంతస్తులో జరిగిన ఎల్డిఎం టి.రాజ్ కుమార్ పదవి విరమణ సన్మాన కార్యక్రమా నికి వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్బిఐ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు ముఖ్యఅతిదులుగా హాజర య్యారు.

ఈ సందర్భంగా వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్బిఐ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి లు మాట్లాడుతూ రాజ్ కుమార్ అత్యుత్తమంగా పనిచేసి మంచి గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. రాజ్ కుమార్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చు కున్నారని అన్నారు. దంపతులను, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధి కారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డిజిఎస్ ప్రవీణ్, ఆర్ఎస్ శ్రీనివాస్, అన్ని బ్యాంకుల బిఎమ్లు, హైదరాబాద్, లండన్ నుండి రాజ్ కుమార్ బంధువులు, స్నేహితులు హాజరయ్యారు.

## నిర్లక్ష్యం తో బాటసారులకు ప్రాణహాని

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం విచ్చలవిడిగా రోడ్లపైన,వారపు సంతలో పశువులను వదిలేయడంతో బాటసారులకు ప్రాణహాని జరిగే ప్రమాదాలు కనిపిస్తున్నాయి.భద్రాచలం సంతలో గ్రామపంచాయతీ అధికారులు పశువులను కట్టడి చేయకపోవడం వల్ల అవి కూరగాయలు కొనుక్కునేందుకు వచ్చిన అలవాల రేవతి అనే మహిళపై రెండు పశువులు తోపులాడుకుంటూ తన మీదపడడంతో వెడమ కాలు ఇరగడం జరిగింది.అదే సంతలో అనేక సందర్భాల్లో పశువుల వలన అనేక రకాల ఇబ్బందులు పడ్డ సందర్భాలు కూడా ఉన్నారు.గ్రామపంచాయతీ అధికారులు ఇప్పుడైనా స్పందించి వారపు సంతలో ఉన్న, రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాలకు పంపించాలి. ప్రమాదాల కారణమవుతున్న పశువుల యజమానుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించిన ఫిర్యాదుల త్వరితంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 31:రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు.బుధవారం ములుగు వ్యవసాయశాఖ కార్యాలయం లోని రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంను, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రుణమాఫీలో పేర్లు లేని రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు.12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుణమాఫీలో పేరు ఉన్న ప్రతి రైతు బ్యాంకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏ డి శ్రీపాల్, ఎంఏఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడుని పరామర్శించిన కర్రోళ్ల భాస్కర్



గోపాల్ పెట్:- మండలం లోని మున్నానురు గ్రామంలో గ్యాస్ లీకేజీ ప్రమాదంలో గాయపడిన గోపాల్ పేట మండలానికి చెందిన యువకుడు శంకర్ ను బుధవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సోషల్ వర్కర్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ పరమర్శించారు అతడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు అనంతరం మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శాఖాంబరిగా లక్ష్మీ నగరం దుర్గమ్మ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :



మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గల శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఆషాడ మాసంలో శాకంబరి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి పలు రకాల కూరగాయలతో శాకంబరి అలంకరణలో అలంకరించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమలో స్థానిక తాసిల్దార్ మణిధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారీ శక్తి అవార్డు గ్రహీత చంద్రకళ రెడ్డిని సన్మానించిన టీ జే యూ ఆత్మకూరు మండల నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హొటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమానికి టీ జే యూ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు హాజరై నారీ శక్తి అవార్డు గ్రహీత , కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి కి ఆత్మకూరు మండల టీ జే యూ తరుపున శుభాకాంక్షలు తెలిపారు . జిల్లాలోని మహిళా లోకానికి కంది చంద్రకళ రెడ్డి ఒక ఆదర్శం అని అన్నారు . కంది చంద్రకళ రెడ్డి దంపతులు ఇలాగే వారి సేవలు పేద ప్రజలకు నిరంతరం అందించాలని కోరారు .


## శ్రీ కృష్ణ గీతా మందిరం నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



బుధవారం రోజున శ్రీ శ్రీ కృష్ణ గీతా మందిరం కొయ్యలగూడెం గ్రామంలో నూతన కార్యవర్గం కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యవర్గం శ్రీకృష్ణ గీతా మందిరం ఆవరణంలో చేయబడినది నూతన కార్యవర్గం అధ్యక్షులుగా గడ్డం యాదగిరి ని ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులు జెల్ల శ్రీశైలం ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని పురుషోత్తం సహాయ కార్యదర్శి ఆల్మాసిపెట రామకృష్ణ కోశాధికారి మాచర్ల సుదర్శన్ కార్యవర్గ సభ్యులు బాల నరసింహ దొంత వనం కృష్ణ పర్వతాల శ్రీనివాసరెడ్డి పిల్లలమర్రి మురళి జెల్ల సత్యనారాయణ దేవులపల్లి లక్ష్మణ్ మూర్తి పెండెం శివకుమార్ జిల్లా రాఘవేంద్ర లను ఎన్నుకోబడ్డారు ఇట్టి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు వర్గాల సత్యనారాయణ భోగం మాధవులు మాజీ అధ్యక్షులు పొట్టబత్తినీ బాలరత్నం మాజీ కార్యదర్శి కుడికాల నాగరాజు మాజీ సర్పంచులు మాచర్ల కృష్ణ గడ్డం నరసింహ ఎస్ డబ్ల్యూ సి ఎస్ చైర్మన్ పర్సన్ గడ్డం జయశంకర్ రామాలయ చైర్మన్ కొలను మధు ఎక్స్పోర్ట్ అధ్యక్షులు గుర్రం రమాశంకర్ వరకాల సూర్యనారాయణ ఎర్రగుంట వెంకటేశం మాచర్ల సంతోష్ గ్రామ ప్రజలు పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు

## సభ ప్రాంగణాన్ని సందర్శించినఅనిత హరినాథ్ రెడ్డి, కేఎల్ఆర్,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, చల్లా నరసింహారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 31

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరా?న్పేట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ కి 1/08/24 రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే శంకుస్థాపన చేయబోతున్న సందర్భంగా సభ ప్రాంగణాన్ని ఏర్పాట్లను పర్యవేక్షించిన రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తీగల అనిత హరినాథ్ రెడ్డి, తోపాటు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కేఎఆర్, మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి , కార్పొరేషన్ చైర్మన్లు చల్ల నరసింహారెడ్డి, బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు, బడంగ్పేట్ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి , పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత రెడ్డి మాట్లాడుతూ.... మీర్ ఖాన్ పెట్ లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ కి శంకుస్థాపన చేయబోతున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ మన మహేశ్వరం నియోజకవర్గానికి రావడం చాలా సంతోషదాయకం, మహేశ్వరం నియోజకవర్గంలో ఇటీవల కాలంలో చాలా పెద్ద ఎత్తున కంపెనీలు రావడం జరిగినది కానీ నియోజకవర్గంలో ఉన్న యువతను కంపెనీ వాళ్ళు తీసుకోవటం లేదు అందువల్లనే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఉన్న యువతి యువకులందరికీ నైపుణ్యాన్ని పెంచే విధంగా యూనివర్సిటీ ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకం అని....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనందరం రుణపడి ఉండాలని తెలిపారు.....

## సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి...



జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుల్లో భాగంగా సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా డి ఎస్ సి డి ఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ,, ఇటీవల కాలంలో సీజనల్ వ్యాధులు పెరుగుతుండడంతో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారు వెంటనే హాస్టల్స్ లో జిఎన్ఎమ్ ఏఎన్ఎం లాంటి వైద్యాధికారులను ఏర్పాటు చేసి విద్యార్థులకు వెంటనే సకాలంలో వైద్యాన్ని అందించాలని వారు తెలిపారు మరియు విద్యార్థులకు ట్రంకు పెట్టెలు ,దుప్పట్లు, బెడ్లు ఇవ్వాలని శానిటరీ, మరియు దోమల తెరలను ఏర్పాటు చేయాలని వారు అన్నారు అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్ శిథిల వ్యవస్థలో ఉంద అధిక వర్షపాతం ఏర్పడితే ఆ యొక్క హాస్టల్ గదుల్లోకి వర్షపు నీళ్లు వెళ్లి నిల్వ ఉంటున్నాయి మరియు పైకప్పు పెచ్చులు మొత్తం ఊడిపోవడం వల్ల ఎప్పుడు కుప్పకూలి పోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ చదువులను కొనసాగిస్తున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో బాలికల కాలేజ్ హాస్టల్ లేకపోవడం వల్ల దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్నటువంటి విద్యార్థినిలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి వెంటనే జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల కాలేజ్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ సమస్యలను గుర్తించి ఆ యొక్క సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గద్దల సిద్ధార్థ్, రోషన్, రాహుల్, శశిధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏ ఇబ్బంది రానివద్దు :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 31:బాల సదనంలో విద్యార్థులు ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని బాల సదరం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణ లత లెనినాతొ కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలసదనంలోని వసతులు , సౌకర్యాలను, పడుకునే గది తదితర గదులను, రికార్డులను పరిశీలించారు. బాలసదన ములో ఉన్నటువంటి పిల్లల వివరములు వారు చదువు తున్న తరగతి, స్కూల్ వివరాలు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, బాల సదరం నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సదరంలో అందుతున్న సేవాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాల సదానంలో విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.దోమల నివార ణకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుమతి, డి సి పి యు,బాలల పరిరక్షణ అధికారి కృష్ణవేణి, బాలసదనం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, కౌన్సిలర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కార్యవర్గ సమావేశం

బీజేపీ మండల అధ్యక్షులు బందయ్య





ప్రజాగొంతుక,చౌడాపూర్: బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బందయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు,రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహూ శ్రీలత,మారుతీ కిరణ్ బూనేటి,బిజెప మండల ఇంచార్జ్ గణపురం వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మారుతీ పరిగి బీజేపీ పార్టీ ఇంచార్జ్ కిరణ్ బూనేటి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చౌడపూర్ మండలం జడ్పిటిసి, అదేవిధంగా మండలంలోని అత్యధిక ఎంపీటీసీలను, సర్పంచ్లను,వార్డు నెంబర్లను, కైవసం చేసుకోవాలని పరిగి గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ,బిజెపి సీనియర్ నాయకులు కటంపల్లి అంజయ్య,ఎస్టి మోర్చా అధ్యక్షులు గోవింద్ నాయక్,ఎస్సీ మొర్చ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సీనియర్ నాయకులు మల్లికార్జున్,పురుషోత్తం,జనార్ధన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాసయ్య,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం,ఎస్టి మోర్చా అధ్యక్షుడు పాండు నాయక్,బాల్రాజ్,బూత్ అధ్యక్షులు అశోక్, ఆంజనేయులు,నర్సింలు,నరేష్, మల్లేష్,కృష్ణయ్య,శివకుమార్, కృష్ణ,రాములు,సంతోష్,అనిల్, రవి,జయరాం,పాండురంగ, మహేష్,సురేష్,సాయి బాబా, శివాజీ,వెంకటేష్, శ్రీనివాసులు,శేఖర్,భూపతి అంజి, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముల్కనూర్ స్వకృషి పాడి రైతులకు 11.57 కోట్ల బోనస్

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి





ముల్కనూర్ స్వకృషి మహిళా డెయిరీ సభ్యులకు రూ.11.57 కోట్ల బోనస్ పంపిణీ చేయనున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు. బుధవారం సంఘ ప్రధాన కార్యాలయ ఆవరణలో 22 వ వార్షిక మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేడు 203 సంఘాలతో 24 వేల మంది సభ్యులతో 150 కోట్ల వ్యాపారం చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వకృషి స్థానంలో ముల్కనూర్ పేరుతో నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం అత్యధిక పాల పంపిణీ చేసిన సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం మారుపాటి భాస్కర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, ఆయా సంఘాల సభ్యురాలు, డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తుల పై జిల్లాలోని తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో తహసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష..!



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు లోకిని ఎల్లమ్మ(60) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 25 కిలోల బియ్యం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుర్రం హరీష్, గుర్రం సాయివంశీ, ఎనగందుల అనిల్, కల్వల శ్రావణ్, లోకిని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిర్ లో ఘనంగా శాకాంబరీ ఉత్సవం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ లో ఘనంగా శాకాంబరీ ఉత్సవం స్థానిక భగవద్గీతా జ్ఞాన మందిర్ లో బుధవారం రోహిణి నక్షత్రము మరియు ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి శాకాంబరీ ఉత్సవం ఆలయ అర్చకులు వేదపండితులు మరింగంటి సంతోష్ ఆచార్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ వారు కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహార వితరణ చేయడం జరిగింది.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ బుధవారం పరామర్శించారు. పెద్ది వసంత ట్రస్ట్ సహకారంతో 50కిలోల చొప్పున బియ్యం అందజేసారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడెపు వెంకటయ్య, గట్టు ప్రభాకర్, గడ్డ అయిలయ్య, మండల సమ్మయ్య, అరుకాల కొంరయ్య, గడిపె మొగిలి, మోరె ఎల్లమ్మ, వల్లెపు మహేందర్, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, సుంచు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, తరిగొప్పుల

తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన మామిడాల బుచ్చయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అదే గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూత్ అధ్యక్షులు అంకం రాజు ఆ కుటుంబానికి తన ప్రగడ సానుభూతిని వ్యక్తం చేసి, పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అనుప్ రాజు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష.....

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యత పై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 07 వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 1న ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరయ్యే విధంగా ముందస్తు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆగస్టు 2న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లలో పర్యటించి పుట్టిన బిడ్డలకు గంట లోపు అందించే ముర్రె పాల విశిష్టత వివరించాలని, ముర్రె పాలకు బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడుతుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని అన్నారు. ఆగస్టు 3 న అంగన్ వాడి కేంద్రాలలో అన్న సత్రాలను ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు అందించాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని, ఆగస్టు 5, 6 తేదిలలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యత వివరించాలని, ఆగస్టు 7న శివశక్తి మహిళా సంఘాలకు తల్లి పాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల పై సమావేశం నిర్వహించాలని అన్నారు. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు పాల్గోనాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ప్రశాంత్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



'సేవే మార్గం'గా పయనిస్తూ..నలుగురికి ఉపయోగపడే పనులు చేయడానికి అడుగులు వేస్తున్న యువకుడిని పలువురు అభినందిస్తున్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఆలోచించకుండా తన ఊరికి తాను తోచినంతలో సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు సదరు యువకుడు. అతనే వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్..రెండు పదుల వయసులోనే సమాజం కోసం ఆలోచించి తన వంతుగా శక్తి మేరకు సేవలు అందించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల లస్మక్కపల్లి–నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై తుమ్మ చెట్లు రోడ్డు వైపునకు వాలి..రోడ్డుకు అడ్డుగా మారాయి. దీంతో వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ప్రశాంత్ తన సొంత డబ్బుతో జేసీబీని పిలిపించి..దగ్గరుండి రోడ్డుకు ఇరువైపులా ఇబ్బందికరంగా ఉన్న చెట్లను తొలగించారు. జేసీబీ సాయంతో రోడ్లపైన విరిగిపడ్డ చెట్ల పెద్ద కొమ్మలను సైతం తీసేపించారు. గ్రామానికి రాకపోకలకు అంతరాయం కలగకుండా ఈ పనులు చేయించారు. దాంతో పాటు బురదమయమైన రోడ్డును సైతం మొరం పోయించి చదును చేయించారు. సొంత ఖర్చుతో బురద ఉన్న చోట మొరం పోయించి స్వయంగా ప్రశాంత్ సైతం పార పట్టుకుని రోడ్డుపైన మొరం చదును చేసి దారిని బాగు చేశారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న ప్రశాంత్ వంటి యువనాయకుడు భవిష్యత్తులో తప్పకుండా రాణిస్తారని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. సామాజికంగా నలుగురికి ఉపయోగపడే పనులు చేపడుతున్న ప్రశాంత్‌ను అభినందిస్తున్నారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అక్రమ ఇసుక రవాణా జరిమానా పెంపు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్,డిసిపి ఎం.చేతన లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని 18 ఇసుక రీచ్ లను ఎన్.జి.టి మే 31,2024న ఇచ్చిన ఆదేశాల మేరకు మూసి వేయడం జరిగిందని అన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలోని పనులు కొనసాగించేందుకు కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇప్పటివరకు తరలించిన ఇసుక, పనుల నిర్వహణకు అవసరమైన ఇసుక వివరాలతో కూడిన నివేదిక అందిస్తే నీటిపారుదల శాఖ పనులకు ఇసుక కేటాయింపు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలోని ఖమ్మంపల్లి ఇసుక రీచ్ వారం రోజులలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ పట్టుబడిన ట్రాక్టర్ లకు విధించే జరిమానాలను 5 వేల రూపాయల నుంచి 25 వేల రూపాయలకు, లారీలకు విధించే జరిమానాన్ని 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచుతూ జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు సంబంధించి కలెక్టర్ అధికారులతో చర్చించారు. వృద్ధాప్యంలో తమ సంరక్షణ చూడటం లేదంటూ వృద్దులు అందజేస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, తహసిల్దారులు, పోలీస్ అధికారులు సంయుక్తంగా కేసులను పరిశీలించి చట్ట ప్రకారం వృద్ధాప్యంలోని తల్లిదండ్రులకు మెయింటేనెన్స్ ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మైనింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎసిపి లు, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న నందగిరి పరమేష్

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం రెడ్డిబాయి గ్రామానికి చెందిన జక్కల రమేష్ యాదవ్ 45 సంవత్సరాలు,ఆరోగ్య సమస్యలతో గత తొమ్మిది రోజుల క్రితం మరణించడం జరిగినది. నిరువేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంభానికి 50 కిలోల రైస్ ని అందజేసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి పరమేష్ అనంతరం నందగిరి పరమేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే రమేష్ చనిపోవడం బాధాకరం రమేష్ ఇది నిరుపేద కుటుంబమని ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. గంగాపురం వెంకటేశం రాసాల వెంకటేశం జక్కల మహేష్ నందగిరి సురేశ్ గంగాపురం అంజయ్య జక్కల శంకరయ్య గుండ్లపల్లి స్టాలిన్ జక్కల అంజయ్య పిసాటి శేఖర్ రెడ్డి నందగిరి బుచ్చయ్య పిసాటి లచ్చిరెడ్డి నూకల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరితో ఎలాంటి వివాదాలు రాగద్వేషాలు లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించిన ఏకైక వ్యక్తి ప్రకాష్

హుజూర్ నగర్ నీటిపారుదల శాఖ డీఈస్వామి,

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



గత 42 సంవత్సరాలుగా ఇరిగేషన్ (ఎన్ ఎస్ పి) డిపార్ట్మెంట్ నందు విశిష్ట సేవలు అందించి బుధవారం టీఎస్ జయప్రకాష్ పిళ్ళై ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా హుజూర్ నగర్ షాది ఖానా నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హుజూర్ నగర్ నీటిపారుదల శాఖ డీఈస్వామి,జే ఈ కే శ్రీనివాస్, సిహెచ్ నాగార్జున లస్కర్లు కార్యాలయ సిబ్బంది జయప్రకాష్ పిళ్ళై-మీనా దంపతులను ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా డిఈ స్వామి మాట్లాడుతూ 42 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్ గా ఉండడం ప్రకాష్ కు మాత్రమే సాధ్యమైందని నేటికీ ఎవరితో ఎలాంటి వివాదాలు రాగద్వేషాలు లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించిన ఏకైక వ్యక్తి ప్రకాష్ అన్నారు. తాను ఉద్యోగ విరమణ చేసిన నేటి కాలపు సిబ్బందికి తన సలహాలు సూచనలు ఇస్తూ శాఖను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయనను కోరారు

## మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పురపాలక సంఘ కార్యాలయం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో చైర్ పర్సన్ నేన్ రెడ్డి రాజు వీధి వ్యాపారులకు మరియు మహిళా సంఘ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయనైనది ఇట్టి సమావేశంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద వ్యక్తిగత సభ్యురాలికి మరియు సంఘంలోని ఐదుగురు లేదా ఆరుగురు కలిసి వ్యాపారం పెట్టుటకు బ్యాంకు నుండి రుణాలు ఇప్పించి వారు సొంతంగా వ్యాపారం చేసుకొనుటకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. మరియు 1500 మంది చిరు వ్యాపారులకి బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం మరియు వీరికి ప్రభుత్వాల నుండి అన్ని పథకాలు వర్తింప జేయుటకు కావలసిన ఫ్యామిలీ ప్రొఫైల్ సర్వే కూడా చేయించినందుకు వారు చాలా సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్ నాయక్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం మేనేజర్ పి లింగయ్య టౌన్ మిషన్ కోఆర్డినేటర్ బి కవిత రిసోర్స్ పర్సన్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు::ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రాయ్

ప్రజా గొంతుక న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో రేపు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రాయ్ బుధవారం తెలిపారు. 5వ తరగతిలో 3 సీట్లు, 7లో 1, 8లో 2, 9వ తరగతిలో 8 సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## బుర మల్లేశం రాష్ట్ర అధ్యక్షులుగా నామినేషన్



## మద్దతుగా తరలిన బచ్చన్నపేట పద్మశాలి నాయకులు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేటమండల కేంద్రానికి చెందిన పద్మశాలి నాయకులు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా పలువురు నాయకులు బుధవారం హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాకు చెందిన బుర్ర మల్లేశం రాష్ట్ర అధ్యక్షులుగా నామినేషన్ వేసినందుకు ఆయనకు మద్దతుగా తరలి వెళ్లామన్నారు ఆయన గెలుపు తథ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళంపల్లి కృష్ణమూర్తి ,మచ్చ నరేందర్ ,భే తి కృష్ణమూర్తి ,గుండా కేశవులు వల్లాల రాములు కుండ హరికృష్ణ లింగం పాండు బిక్షపతి పలువురు పాల్గొన్నారు